ఘనంగా హనుమాన్ జయంతి

- కిక్కిరిసిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్, మావల మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

తలమడుగు: మండలంలోని కోసాయి గ్రామంలో అతి పురాతనమైన హనుమాన్ ఆలయంలో మాజీ ఎంపీ గోడం నగేశ్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం సుభాష్, ఎంపీటీసీ హనుమంతు, కనపర్తి చంద్రకాంత్, జక్కుల ప్రభాకర్, నారాయణ, వెంకటస్వామి, బాపురావు, రఘునాథ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ సాయి ఆలయం వద్ద ఉత్సవ విగ్రహానికి పూజలు చేసి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతం రెడ్డి, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, భీంరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

జైనథ్: హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని పూజలు చేశారు. మండలంలోని పెండల్‌వాడ ఆత్మలింగ హనుమాన్ ఆలయానికి భక్తులు పోటెత్తారు.

సిరికొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని బోయవాడ కాలనీ వాసులు పల్లకి ఊరేగించారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని అభయ అంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ సింధూర పూజ నిర్వహించారు. పొన్నారిలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేఖ పూజలు చేశారు. అనంతరం పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దార్ల గుట్ట హనుమాన్ ఆలయం నుంచి పలు వీధుగా గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, సర్పంచ్ సురేందర్ పాల్గొన్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమన్ ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా హనుమాన్ భక్తులు శోభాయాత్ర చేపట్టారు. డీజే సౌండ్, బ్యాండు మేళాలతో సందడి చేశారు. ఇందులో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, జెడ్పీటీసీ చారులత, నాయకులు కొండెరి రమేశ్, శ్రీ రాం నాయక్, కిరణ్, రాజేశ్వర్, బింగి వెంకటేశ్ పాల్గొన్నారు.

నార్నూర్: మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండలంలోని ఎంపల్లి హనుమాన్ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సర్పంచ్ రాథోడ్ గోవింద్‌నాయక్ ఏర్పాట్లు చేశారు. తాడిహత్నూర్, నాగల్‌కొండ, భీంపూర్, మహాగావ్ ఆలయాల్లో పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బేల: మండల కేంద్రంతో పాటు సింగాపూర్ (సిర్సన్న), పోనాల, చప్రాల హనుమాన్ ఆలయాల్లో గురువారం హనుమాన్ జయంతి నిర్వహించారు. సింగాపూర్(సిర్సన్న) ఆలయ ఆవరణలో హనుమాన్ దీక్షపరులు పూజారి దినేష్ చౌదరి ఆధ్వర్యంలో మాల విరమణ చేశారు. హనుమాన్ విగ్రహం, పంచవటి వృక్షానికి, ధ్వజ స్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు.



బోథ్: శోభాయాత్రలో పాల్గొన్న హనుమాన్ భక్తులు



తలమడుగు: పూజలు చేస్తున్న జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి



ఉట్నూర్: శోభాయాత్రలో మాజీ ఎంపీ రమేశ్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ గోడం నగేశ్



ఉట్నూర్: శోభాయాత్రలో భక్తుల నృత్యం



తాంసి: పల్లకీ సేవలో ఎంపీపీ మంజుల



ఇచ్చోడలో..

క్లుప్తంగా

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

తాంసి: పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నటరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఇతరులను ఎవరిని అనుమతించవద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీదేవి, డిప్యూటీ తహసీల్దార్ విష్ణు, ఆర్ఐ మహేందర్, పరీక్ష కేంద్రం సిబ్బంది మనోహర్, అశోక్‌రెడ్డి ఉన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



సమ్మె నోటీస్ అందజేస్తున్న వీవోఏలు

తాంసి: ఐకేపీలో పనిచేస్తూ.. గ్రామస్థాయిలో మహిళ సంఘాలను బలోపేతం చేస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వీవోఏల భీంపూర్ మండల అధ్యక్షుడు అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయంలో వీవోఏల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఐకేపీ ఏపీఎం ప్రసాద్‌కు సమ్మె నోటీసు అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చాకపోతే 17నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాజీ, కోశాధికారి వాణి, వీవోఏలు సురేష్, విజయలక్ష్మీ, లక్ష్మీ, ప్రమోద్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బలగం సినిమా



బలగం సినిమాను తిలకిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ: బలగం సినిమాకు ఆదరణ లభిస్తోంది. మండలంలోని వడూర్ గ్రామంలో గురువారం రాత్రి పంచముఖి హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా వచ్చి సినిమాను తిలకించారు.

తాంసి: మండలంలోని సావర్గాంలో బుధవారం రాత్రి సర్పంచ్ భారత్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శించారు. గ్రామంలోని సవారీ బంగ్లా వద్ద ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా ఒకచోట చేరి సినిమా తిలకించారు. అనుబంధాలు, ఆత్మీయతను చూసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు.

అధ్వానంగా తేజాపూర్ రోడ్డు



తేజాపూర్ రోడ్డు దుస్థితి

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామం నుంచి తేజాపూర్ కాలనీ వరకు నిర్మించిన రోడ్డు అధ్వానంగా మారింది. భారీ గుంతులు ఏర్పాడ్డాయి. ఈదారి వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డైరీ ఆవిష్కరణ

కైలాస్‌నగర్: తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2023 డైరీలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం తన కార్యాలయ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్.నటరాజ్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సురేశ్ కదం పాల్గొన్నారు.

భూమిపూజ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంనాయక్ తండాలో జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే రేఖానాయక్ భూమిపూజ చేశారు. ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్, కపిల్‌కుమార్ జాదవ్, మోహన్‌నాయక్, ధర్మునాయక్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమ్మేళనం

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిండే రాజారాం తెలిపారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

'దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి'

ఆదిలాబాద్‌టౌన్: ఇచ్చోడ మండలంలోని తలమద్రి గ్రామంలో దళిత కుటుంబాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత్ శక్తి ప్రోగ్రాం (డీఎస్పీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఆయన వెంట శేఖర్, అశోక్, రాంచందర్, గంగన్న, పవన్, అనిల్, తిరుపతి, సంతోశ్, అమూల్, మధు, రాకేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వన్నెల ఎల్లన్న వర్ధంతి

తాంసి: స్వాతంత్ర సమరయోధుడు, తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కామ్రేడ్ వన్నెల ఎల్లన్న వారసుడిగా పేదలకు సేవ చేస్తానని వన్నెల ట్రస్టు చైర్మన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వన్నెల ఎల్లన్న వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కిష్టన్న, భూమన్న, రాజ్‌బలి, స్వామి, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆవుదూడకు అంత్యక్రియలు

ఎదులాపురం: అనారోగ్యంతో మృతి చెందిన ఆవుదూడకు గురువారం గోమాత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. వేసవి దృష్ట్యా మూగజీవాలను సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, నీటితొట్టిలు, పశుగ్రాసం పెట్టాలన్నారు. ఇందులో అధ్యక్షుడు బ్రహ్మరౌతు గణేశ్ వర్మ, నారాయణ, శివ, హేమంత్ పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా



పనుల ప్రగతిపై ఆరా తీస్తున్న జోగు ప్రేమేందర్

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

కైలాస్‌నగర్: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఫిల్టర్ బెడ్‌ను గురువారం పరిశీలించారు. పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాపై వారికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి సరఫరా చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదన్నారు. ఫిల్టర్ బెడ్‌లో మరమ్మతులు ప్రణాళికాబద్ధంగా చేపట్టామన్నారు. వృథాగా ఉన్న పైప్‌లైన్‌కు మరమ్మతు చేసి నీటి సరఫరా ప్రారంభిస్తున్నట్లుగా వెల్లడించారు. శుక్రవారం నుంచి ఫిల్టర్‌బెడ్ నుంచి నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు వరం

ఆదిలాబాద్‌టౌన్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంలా మారాయని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, గణేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

పెంబి: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు మందపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్‌గౌడ్, సుధాకర్, మహేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

అటెన్షన్ ప్లీజ్.. కంపు కొడుతోంది..



బేల: మండల కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీ నుంచి శివాజీ చౌరస్తాలోని జాతీయ రహదారి వైపుకు వచ్చే డ్రైయినేజీ చెత్తాచెదారం పేరుకుపోయింది. పైపులు పూర్తిస్థాయిలో మూసుకుపోయాయి. దీంతో ఆప్రాంతం కంపు కొడుతోందని, దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

- సంబంధిత అధికారి: సురేశ్, పంచాయతీ కార్యదర్శి, బేల, ఫోన్: 95059 98515

విద్యార్థుల జీవితాలతో 'బండి' చెలగాటం

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థుల జీవితాలతో బండి సంజయ్ చెలగాటం ఆడుతున్నారని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక బీజేపీ చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠతను దెబ్బతీసే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ దొంగ సర్టిఫికెట్లతో ఎంపీ అయ్యారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టి కిరణ్, బోథ్ ఏఎంసీ చైర్మన్ రుక్మణ్‌సింగ్, నారాయణ రెడ్డి, వెంకటేశ్, అబ్దుల్లా, బ్రహ్మానంద్, రాజు, జలేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తలమడుగు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండలంలోని ఖోడద్‌లో నూతనంగా నిర్మించిన గంగపుత్ర సంఘం భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, సర్పంచ్ ఆనంద్, జీవన్ రెడ్డి, ఈశ్వర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

- పార్టీ జెండా ఆవిష్కరించిన నాయకులు

బోథ్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బోథ్, కౌఠ, సొనాల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ తన ఇంటి వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ సుభాష్, మండల ప్రధాన కార్యదర్శి తుకారాం, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్, బారె భోజన్న, రాజన్న, ప్రవీణ్, అరవింద్, తూము సూర్యం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అడే మానాజీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి, మాధవ్ అమ్టె, జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, కదం బాబారావు, కేంద్రే నారాయణ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

తాంసి: బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయా వివిధ గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి, పార్టీ జెండా ఆవిష్కరించారు. హామీల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, సుభాష్, అనిల్, నర్సారెడ్డి, నాగారెడ్డి, లింగారెడ్డి, స్వామి, గంగన్న పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మావల, ఆదిలాబాద్ రూరల్ మండలాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మావలలో జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ హాజరయ్యారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ చెందిన పలువురు బీజేపీ చేరారు. వారికి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం నాయకులు సుహాసిని రెడ్డి, ఉష్కం రఘుపతి, గంగారెడ్డి భార్గవ్, చిలుకూరి జ్యోతి రెడ్డి, రవిరెడ్డి, సతీశ్, నవీన్, వెంకట్, రమేశ్, గోదారి ముత్తన్న, దాసరి రవి, తారుడి శ్రీనివాస్, సత్యం పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని ప్రధాన్‌గూడలో బీజేపీ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ ఆర్క పుష్పలత మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందిందన్నారు. స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపక్‌సింగ్ షెకవత్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, దిలీప్ మోరే, మస్కే రాజువర్ధాన్, కనక రజినికాంత్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని బజార్‌హత్నూర్, బోస్రా, దేగామ, లక్ష్మీనాయక్‌తండా గ్రామాల్లో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్ యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, సంతోశ్, కేవల్‌సింగ్, వినిల్, గజానంద్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని దేవాపూర్‌లో బీజేవైఎం మండల అధ్యక్షుడు దాతజీ కిరణ్ పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు చింతల రాజు, పూలవేణి గణేశ్, సందీప్, సాయి గణేశ్, కొండాపూర్ స్వామి, శ్రీకాంత్, విష్ణు, ఆకాష్, వినోద్ పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని సోన్‌పెల్లి, సుంకిడి, పోన్న గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కాన్లే మాణిక్ రావు, నాందేవ్, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



బోథ్: నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాయల్ శంకర్



బజార్‌హత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలి

నేరడిగొండ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాయకులతో కలిసి ఎస్సై సాయన్నకు ఫిర్యాదు చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి రాజకీయ నాయకుడిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఏలేటి మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ మద్దెల నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల అడెల్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు